GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 6 | సంచిక : 358 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | బుధవారం 21-08-2024 | పేజీలు : 3

డిజిటల్ మీడియాలో అగ్రగామిగా ఉన్న స్పాట్ న్యూస్ స్పీడ్‌గా అందించే టీ-మీడియాలో పనిచేయడానికి, జిల్లా, నియోజక వర్గ, మండల ఇంచార్జీలు, విలేకరులు కావలెను.

విలేకరులు కావలెను.

Regd. No. 100/20

MEDIA

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత


కొత్తవారికి అవకాశం ఉంటుంది.

ఆసక్తి కలవారు తమ వివరాలను క్రింది నెంబర్లకు పంపండి

8500515365, 7382990365, 8919710365

# పెను ప్రమాదం వేళ...

# నేనున్నానంటూ...



- ఆపద్బాంధవుడు కన్నయ్య నాయుడు
- 2 రాష్ట్రాల పాలిట దేవుడయ్యాడు
- తుంగను భద్రంగా ఉంచారు

**టి మీడియా, ఆగస్టు 20, ప్రత్యేక ప్రతినిధి:**

ఆయన విశేష అనుభవం తాజాగా తుంగను భద్రంగా ఉంచింది. ఖాళీ అవుతుందని బెంగపడ్డ రైతుల దిగులు తీర్చింది. మొత్తం 5 స్టాప్ లాగ్ గేట్లను విడతల వారీగా అమర్చి.. నీరు వృథా కాకుండా అడ్డుకున్నారు. ఆయనే స్వయంగా వచ్చి నీరు వృథా కాకుండా అడ్డుకుంపనులను పర్యవేక్షిస్తూ అత్యంత ప్రమాదకరమైన పరిస్థితుల్లో పని చేయాల్సి వచ్చినా%ొ% ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలగుండా అన్నీ జాగ్రత్తలు తీసుకొంటూ విజయవంతంగా గేట్ అమర్చారు. కన్నయ్య నాయకత్వ ప్రతిభకు, ఆయన నైపుణ్యానికి, అటు కర్నాటక సీఎం, ఇటు ఏపీ సీ ఎం ఇద్దరూ కృతజ్ఞులు తెలిపారు.

### భద్రంగా తుంగభద్ర

70 ఏళ్ల క్రితం కట్టిన ప్రాజెక్టు%ొ% ఆ ప్రాజెక్టు గేట్ల జీవిత కాలం సుమారు 45 ఏళ్లు. కానీ మరో 35 ఏళ్లు అదనంగా పని చేసింది. భారీ వర్షాలు , వరదలకు చాలా రోజుల తర్వాత తుంగభద్ర నిండటమే కాదు.. దిగువకు కూడా భారీగా నీళ్లు వదలాల్సి వచ్చింది. కాస్త వర్షాలు తగ్గడంతో గేట్లన్నీ మూసేసి%ొ% నీటిని నిల్వ చేసారు అధికారులు. నిండు కుండలా ఉన్న ప్రాజెక్టును చూసి.. ఈ ఏడాది రాయలసీమ, తెలంగాణ రైతులకు నీటి ఇబ్బందులు ఉండవనే అనుకున్నారంతా. తుంగభద్ర నది కర్నాటకలోని రాయచూరు నుంచి మంత్రాలయం మీదుగా ఏపీ,తెలంగాణ రాష్ట్రాల సరిహద్దులకు చేరుకుంటుంది. నిజానికి అక్కడ ఈ నది రెండు రాష్ట్రాలకు బోర్డర్ నదిలానే ఉంటుంది. కర్నూలు వచ్చిన తర్వాత కృష్ణలో కలుస్తుంది. అందుకే ఈ నదిపై ఉన్నప్రాజెక్టులు నిండాయంటే రాయలసీమ, తెలంగాణ రైతులకు కాస్త ఊరట. కానీ వాళ్ల ఆశలపై నీళ్లు చల్లేస్తూ ఒక్కసారిగా తుంగ భద్ర నది డ్యామ్‌లో 19వ నెంబర్ గేటు ఆగస్టు 10వ తేదీ రాత్రి కొట్టుకుపోయింది. అంతే.. ఒక్కసారిగా కర్నాటక, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో ఒక్కసారిగా అలజడి మొదలయ్యింది. దాంతో ఆ ఒక్క గేటుపై ఒత్తిడి పడి ప్రాజెక్టు మనుగడకే ప్రమాదం ఉండటంతో మరో దారి లేక మొత్తం గేట్లన్నీ ఎత్తేశారు. ఫలితంగా సుమారు 60 టీఎంసీల నీరు వృథాగా దిగువకు వచ్చేసింది. ఇక ఆ డ్యామ్ ఖాళీ అయిపోతే సరిహద్దు తెలుగు రాష్ట్రాల పరిస్థితి అంతే.

### ఎప్పుడో కానీ పూర్తిగా నిండదు!

సాధారణంగా హెూస్పేట్ దగ్గర ఉన్న తుంగభద్ర డ్యామ్ ఎప్పుడో కానీ నిండదు. ఎందుకంటే అప్పటికే వీలైనంత నీటిని నిల్వచేసే విధంగా కర్నాటక ఎగువన అనేక ప్రాజెక్టులు నిర్మించింది. అవన్నీ పూర్తిగా నిండిన తర్వాతే మనకు ఆ నీళ్లు దిగువకు వస్తాయి. ఈ పరిస్థితుల్లో తుంగభద్ర ప్రాజెక్టు పూర్తిగా నిండటంతో ఈ సీజన్‌కు ఢోకా లేదనే అంత భావించారు. మొత్తం 60 టీఎంసీల నీటిని కిందకు వదిలేయడం తప్ప మరో మార్గం లేదని తేల్చేసింది కర్నాటక ప్రభుత్వం.

### ఆపద్బాంధవుడు

సరిగ్గా అప్పుడు వచ్చారు ఓ పెద్దాయన. 80 ఏళ్లు. వయసు శరీరానికే తప్ప%ొ% తనలోని ఆలచనలకు, తనలో నైపుణ్యాలకు, మరీ ముఖ్యంగా తన మనసుకు కాదన్నది ఆయన మాట. కేవలం మాటల్లోనే కాదు.. చేతల్లో కూడా చూపించిన తెలుగు జాతి గర్వించదగ్గ ఇంజనీర్%ొ% ప్రాజెక్టులకు ఉపద్రవాలు వచ్చినప్పుడల్లా వెంటనే గుర్తొచ్చే వ్యక్తి ఆయన. ఆయనే నాగినేని కన్నయ్యనాయుడు. తన వృత్తి ఉద్యోగ జీవితానికి స్వస్తి పలికి తనకు నచ్చిన తుంగభద్ర తీరంలోనే సేద తీరుతున్న ఆయన్ను వెంటనే కర్నాటక, ఆంధ్ర ప్రభుత్వాలు సంప్రదించాయి. అంతే రెక్కలు కట్టుకొని ప్రాజెక్టు దగ్గర వాలిపోయారు. ఒకటి కాదు.. రెండు కాదు.. వారం రోజుల పాటు ఆయన స్వయంగా సమస్యను అధ్యయనం చేశారు. ప్రాజెక్టుకు ఉన్న 35 క్రస్టు గేట్లలో 11 మినహా మిగిలిన అన్నింటినీ పరిశీలించారు. జలాశయం జీవిత కాలం వందేళ్లయితే ఈ గేట్ల జీవిత కాలం 45 ఏళ్లే. కానీ ఇప్పటికే 70 ఏళ్లు గడిచిపోయాయి. అస్సలు తెలుగు రాష్ట్రాల్లోనే ఇలా 70 ఏళ్ల పాటు ఉన్న ప్రాజెక్టు గేట్లేవీ లేవంటారు కన్నయ్యనాయుడు. ఆయన మాటల్లో చెప్పాలంటే ఈ మధ్య కాలంలో కడుతున్న ప్రాజెక్టుల్లో క్రస్ట్ గేట్లు అమర్చిన 20 ఏళ్లకే పాడైపోతున్నాయి. ఈ నేపథ్యంలో స్టాప్ లాగ్ గేట్ల ద్వారా వృథాగాపోతున్న నీటికి అడ్డుకట్ట వెయ్యాలని డిసైడ్ అయ్యారు.

### కన్నయ్య నేపథ్యమేంటి?

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చిత్తూరు జిల్లా రాసానపల్లె ఆయన స్వగ్రామం. స్వతంత్ర్యం రావడానికి ఒక్క ఏడాది ముందు అంటే 1946లో పుట్టారు. పుట్టింది ఓ సాధారణ రైతు కుటుంబంలో. తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం నుంచి మెకానికల్ ఇంజనీరింగ్ పట్టా పొందారు. ఆపై తమిళనాడులోని సదరన్ స్ట్రక్చర్ కంపెనీలో ఐదేళ్లు ఇంజనీరుగా సేవలందించారు. ఆ తర్వాత కర్నాటకలోని హెూస్పేట్ సమీపంలో తుంగభద్ర స్టీల్ ప్రొడక్ట్ లిమిటెడ్‌లో డిజైన్స్ విభాగంలో డిప్యూటీ సూపరింటెండెంట్‌గా పని చేశారు. ఆపై మేనేజర్‌గా ప్రమోషన్ పొందారు. సుమారు రెండున్నర దశాబ్దాలకు పైగా అదే సంస్థలో పని చేశారు. అలా భారీ జలాశయాలకు క్రస్ట గేట్ల నిర్మాణం, విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లలో యంత్రాల అమరిక, భారీ క్రేన్ల డిజైనింగ్ ఇలా అనేక విభాగాల్లో ఆయన ప్రతిభ చూపిస్తూ వచ్చారు. అదే అనుభవం ఇప్పుడు తుంగభద్ర విషయంలోనూ పనికొచ్చింది.

### పెనుప్రమాదం వేళ.. నేనున్నానంటూ


1953లో నిర్మించిన తుంగభద్ర డ్యాంకు 70 ఏళ్లు పూర్తయ్యాయి. ఆగస్టు 10న అర్ధరాత్రి వేళ నీటి ఒత్తిడికి ఓ గేటు కొట్టుకుపోగా.. మరునాడే కన్నయ్యనాయుడు మరమ్మతులకు ముందుకు వచ్చారు. ఈ ప్రాజెక్టుపై అపార అనుభవం గడించిన ఆయన తుంగభద్రమ్మ రుణం తీర్చుకుంటానని సంకల్పించారు. కొట్టుకుపోయిన గేటు 60 అడుగుల వెడల్పు, 20 అడుగుల ఎత్తు ఉండగా, దాని స్థానంలో స్టాప్‌లాగ్ ఏర్పాటు చేయించారు. వారం రోజుల ప్రయాస తర్వాత 17న ఆ ప్రక్రియను విజయవంతంగా ముగించారు. వృథాగా పోతున్న నీటికి అడ్డుకట్ట వేసి, అన్నదాతల ఆశలు నిలిపారు.

### 50 ఏళ్ల అనుభవం

జలాశయాలకు గేట్లను అమర్చడంలో కన్నయ్యనాయుడుకి 50 ఏళ్లకు పైబడి అనుభం ఉంది. ఆయన గతంలో భారీ జలాశయాలకు క్రస్ట్ గేట్ల నిర్మాణం, విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లలో యంత్రాలను అమర్చడం, భారీ క్రేన్ల డిజైనింగ్ ఇలా వివిధ విభాగాలలో విశేషమైన అనుభవం, నైపుణ్యాలున్నాయి. ఇప్పటి వరకు దేశ వ్యాప్తంగా ఆయన సుమారు 250కి పైగా వివిధ ప్రాజెక్టుల గేట్ల నిర్మాణంలో పాల్గొన్నారు. కర్నాటకలోని నారాయణ్ పూర్, అలమట్టి, సుపా, భద్రా, హిమవతి డ్యాంలకే కాదు తుంగ బ్యారేజీని నిర్మించడంలోనూ ఆయన కీలక పాత్ర పోషించారు. ఇక మన విషయానికొస్తే తెలుగు రాష్ట్రాల్లోని శ్రీశైలం, నాగారన్జున సాగర్, సోమశిళ, జురాల, వంటి డ్యాంల గేట్లను తయారు చెయ్యడంలోనూ, వాటికి రిపైర్లు చెయ్యడయడంలోనూ ఆయనది కీలక పాత్రే. అంతేందుకు విజయవాడలో ఉన్న ప్రకాశం బ్యారేజీలో నీటి మట్టాన్ని ఏ మాత్రం తగ్గించకుండానే ఆ గేట్లకు మరమ్మత్తులు చేయించారు .2007లో నారాయణపుర జలాశయంలో గేట్ దెబ్బతింటే దానికి వెంటనే ప్రత్యమ్నాయాలను ఏర్పాటు చేశారు. కేవలం తెలుగు రాష్ట్రాలు, కర్నాటకలో ప్రాజెక్టులు మాత్రమే కాదు, గుజరాత్, గోవా, మహారాష్ట్ర, ఒడిషా, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్ తదితర రాష్ట్రాల్లోనూ ఆయన చేతుల్లో రూపుదిద్దుకున్న ప్రాజెక్టుల క్రస్ట్ గేట్లు ఉన్నాయి. దేశ వ్యాప్తంగా అనేక నీటి పారుదల ప్రాజెక్టుల్లో సమస్యలు తలెత్తినప్పుడల్లా వెంటనే గుర్తొచ్చే పేరు ఆయనదే.

### తుంగను భద్రంగా ఉంచారు






ఆయన విశేష అనుభవం తాజాగా తుంగను భద్రంగా ఉంచింది. ఖాళీ అవుతుందని బెంగపడ్డ రైతుల దిగులు తీర్చింది. మొత్తం 5 స్టాప్ లాగ్ గేట్లను విడతల వారీగా అమర్చి.. నీరు వృథా కాకుండా అడ్డుకున్నారు. ఆయనే స్వయంగా చి.. నీరు వృథా కాకుండా అడ్డుకుంపనులను పర్యవేక్షిస్తూ అత్యంత ప్రమాదకరమైన పరిస్థితుల్లో పని చేయాల్సి వచ్చినా%ొ% ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలగుండా అన్నీ జాగ్రత్తలు తీసుకొంటూ విజయవంతంగా గేట్ అమర్చారు. కన్నయ్య నాయకత్వ ప్రతిభకు, ఆయన నైపుణ్యానికి, అటు కర్నాటక సీఎం, ఇటు ఏపీ సీ ఎం ఇద్దరూ కృతజ్ఞులు తెలిపారు.

# రాజీవ్ విగ్రహాన్ని తొలగిస్తే..



- వీపు చింతపండు అయితది
- కేటీఆర్ కు రేవంత్ వార్నింగ్

**టి మీడియా, ఆగస్టు 20, హైదరాబాద్**

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫైరయ్యారు. సచివాలయంలో రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టి తీరుతామని కొందరు సన్నాసులు.. రాజీవ్ గాంధీ విగ్రహం పెడితే తొలగిస్తామంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం కోల్పోయినా.. బలుపు మాత్రం తగ్గలేదని.. రాజీవ్ విగ్రహాన్ని తొలగిస్తే.. వీపు చింతపండు అవుతుందని వార్నింగ్ ఇచ్చారు సీఎం రేవంత్.మంగళవారం రాజీవ్ గాంధీ 80వ జయంతి సందర్భంగా సోమాజీగూడ సర్కిల్ లో ఉన్న ఆయన విగ్రహానికి నివాళులర్పిన సీఎం రేవంత్ మాట్లాడుతూ.. దమ్ముంటే రాజీవ్ గాంధీ విగ్రహాన్ని టచ్ చేయండి.. అంతు చూస్తామని హెచ్చరించారు. పదేళ్లు తెలంగాణ తల్లి విగ్రహం ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. 10ఏళ్లు అధికారంలో ఉండి.. తెలంగాణ తల్లి విగ్రహం పెట్టలేని వారికి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం.. సచివాలయం బయట కాదు.. లోపల పెడతామని రేవంత్ అన్నారు. డిసెంబర్ 9 నాటికి తెలంగాణ తల్లి విగ్రహం పెడతామని స్పష్టం చేశారుకేటీఆర్ తన తండ్రి విగ్రహాన్ని సచివాలయం ముందు పెట్టాలనుకున్నారంట.. కేసీఆర్ సచ్చేది ఎప్పుడు.. ఆయన విగ్రహాన్ని పెట్టేదెప్పుడు.. మీ అయ్యా తెలంగాణను పదేళ్లు దోచుకున్నాడు. దొంగలకు సచివాలయంలో స్థానం లేదు" అని రేవంత్ దుయ్యబట్టారు.

# సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం

- స్థలాన్ని పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి
- ప్రణాళికలను సిద్ధం చేయాల్సిందిగా ఆదేశం

**టీ మీడియా,ఆగస్టు 20,హైదరాబాద్ బ్యూరో :**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థల పరిశీలన చేశారు. సచివాలయం ఆవరణలో భవన ప్రధాన ద్వారం ముందు భాగం విగ్రహ ఏర్పాటుకు అనువైన ప్రదేశంగా భావించారు. డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి ఇదివరకే ప్రకటించారు. తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు రాష్ట్ర అధికార కేంద్రమైన సెక్రటేరియట్ సముచితమైన స్థానమని, అక్కడే తెలంగాణ తల్లిని సగర్వంగా, సగౌరవంగా ప్రతిష్ఠిస్తామని సీఎం గతంలోనే స్పష్టం చేశారు. అందులో భాగంగా సచివాలయ ఆవరణలో ఉన్న తాజా పరిస్థితిని ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డిగారు, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గార్లతో కలిసి స్వయంగా తిరిగి పరిశీలించారు. ఆ తర్వాత విగ్రహ ఏర్పాటుకు ప్రతిపాదిత స్థలం, ఆ ప్రాంతాన్ని తీర్చిదిద్దడానికి అనుగుణమైన డిజైన్ కూర్పుపై అధికారులతో చర్చించారు. తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా తెలంగాణ తల్లి విగ్రహం ఉండాలని, అందుకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.



# ఎల్.ఆర్.ఎస్ స్ర్కూటినీని సకాలంలో పూర్తిచేయాలి



- భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- నూతన ఆర్ఓఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై వర్క్ షాప్
- మంత్రి పొంగులేటి వీడియో కాన్ఫరెన్స్

**టీ మీడియా,ఆగస్ట్ 20,ఖమ్మం బ్యూరో:**

ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల స్ర్కూటిని కట్టుదిట్టంగా సకాలంలో పూర్తి చేయాలని, జిల్లాలో అవసరమైతే అదనపు సిబ్బందిని తాత్కాలికంగా నియమించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి, ఖమ్మం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి, హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర సిఎస్ శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి ఎల్.ఆర్.ఎస్., భారీ వర్షాలు, ధరణి , ఆర్ఓఆర్ చట్టం పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఎల్.ఆర్.ఎస్. సంబంధించి దాదాపు 20 లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వీటి స్ర్కూటినీ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపించి సకాలంలో పూర్తి చేయాలని, అవసరమైతే జిల్లాలో అదనపు సిబ్బందిని తాత్కాలిక ప్రాతిపదికన నియమించాలని మంత్రి సూచించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులలో అవసరమైన సమాచారాన్ని క్షేత్రస్థాయిలో పర్యటించి వివరాలను సేకరించాలని, జిల్లాలో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రకారం అవసరమైన బృందాలను ఏర్పాటు చేసి వారు వివరాలు సేకరించి యాప్ లో నమోదు చేసేలా చూడాలని మంత్రి తెలిపారు. ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను సర్వే నెంబర్ వారీగా సంబంధిత రెవెన్యూ గ్రామం/మున్సిపాలిటీ లలో బృందాలు క్షేత్ర స్థాయి పరిశీలన చేసి జిపిఎస్ ద్వారా సదరు భూమి కో ఆర్డినేట్స్ పక్కాగా నమోదు చేస్తారని, అదే సమయంలో ఈ భూములు నీటి వనరుల బఫర్ జోన్, నాలా, చెరువులు, హెరిటేజ్ బిల్డింగ్, డిఫెన్స్ ల్యాండ్ పరిధిలోవి కావని ధ్రువీకరించాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ 3 నెలలో పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియ ద్వారా ఎక్కడ ప్రభుత్వ భూమికి నష్టం కలగవద్దని, అదే విధంగా నీటి వనరులు, కాలువలు చెరువుల ఆక్రమణలకు పాల్పడవద్దని అధికారులకు సూచించారు. రాబోయే ఐదు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, నీటి వనరుల నిర్వహణ సమర్ధవంతంగా ఉండాలని అన్నారు. ధరణి పోర్టల్ లో పెండింగ్ ఉన్న దరఖాస్తుల స్ర్కూటిని పూర్తి చేసి పరిష్కరించాలని, తిరస్కరించే దరఖాస్తులకు సదురు కారణాలు తెలియజేయాలని అన్నారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నూతన ఆర్ఓఆర్ చట్టం ముసాయిదా బిల్లు ప్రతిపాదించిందని, దీని పై జిల్లాలలో ఆగస్టు 23, 24 తేదీలలో వర్క్ షాప్ లు నిర్వహించి, ముసాయిదా బిల్లులో చేయాల్సిన మార్పులు, మెరుగైన సూచనలు ఏవైనా ఉంటే ఫీడ్ బ్యాక్ రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శికి అందజేయాలని మంత్రి సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# మహిళా జడ్జి కీలక నిర్ణయం..

- ప్రభుత్వ ఆసుపత్రిలో పండంటి బిడ్డ డెలివరీ



**టి మీడియా, ఆగస్టు 20, నల్లగొండ :**
సర్కార్ దవఖాన వైద్యం అంటే చాలామందికి ఇప్పటికీ చిన్న చూపే..! అక్కడ అరకొర వైద్య సౌకర్యాలు ఉంటాయని, వైద్యులు సరిగా పట్టించుకోరని అపవాదు ఉంది. అయితే, ఉన్నత స్థాయి అధికారులు ప్రభుత్వంపై నమ్మకం పెంచేందుకు పలు విధాలుగా ప్రయత్నిస్తున్నారు. ముఖ్యంగా ప్రజా వైద్యం, ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం కలిగించేందుకు కృషి చేస్తునే ఉన్నారు. తాజాగా, ఓ న్యాయమూర్తి ప్రసవం కోసం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చేరారు.నల్లగొండ జిల్లా నిడమనూరు మున్సిఫ్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి విధులు నిర్వహిస్తున్న న్యాయమూర్తి టి.స్వప్న ఆదివారం(ఆగస్ట్18) రాత్రి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవించారు. కొత్తగూడెంలోని బూడిదగడ్డ బస్తీకి చెందిన న్యాయవాది శాంత కుమార్తె అయిన స్వప్నకు మిర్యాలగూడ మండలం నిడమనూరుకు చెందిన దాసరి కార్తీక్ తో వివాహం జరిగింది. ప్రస్తుతం స్వప్న, నల్లగొండ జిల్లా మున్సిఫ్ కోర్టులో జూనియర్ సివిల్ జడ్జిగా విధులు నిర్వర్తిస్తున్నరు.

అయితే ఇటీవల ప్రసవం కోసం స్వప్న కొత్తగూడెంలోని పుట్టింటికి వచ్చారు. ఉన్నత విద్యనభ్యసించి, న్యాయమూర్తిగా కొనసాగుతున్న ఆమె ప్రభుత్వ ఆసుపత్రి పట్ల మక్కువ చూపారు. కార్పొరేట్ స్థాయి వైద్యం చేయించుకునే స్థోమత ఉన్నా సామాన్య ప్రజలకు నమ్మకం కలిగేలా ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవించాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలోని రామవరం మాతాశిశు సంరక్షణ కేంద్రంలో చేరారు. ఆదివారం రాత్రి పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చారు. వైద్య బృందం సురక్షితంగా ప్రసవం కావడానికి అన్ని చర్యలు తీసుకోవడంతో సేఫ్‌గా డెలివరీ అయ్యారు. తల్లీ కూతురు క్షేమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.ఈ సందర్భంగా తనకు వైద్య సేవలందించిన డాక్టర్ సాగరిక, సిబ్బందికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగూడెంలోని రామవరం మాతా శిశు కేంద్రం ఒక తల్లి లాంటిదని, ప్రతి ఒక్క గర్భిణీకి డెలివరీ చేయడం వాళ్ళ క్షేమమే మా ప్రధాన ధ్యేయమని డాక్టర్ సరళ తెలిపారు. ఎటువంటి అపోహలు చెందవద్దని, నిర్భయంగా ప్రభుత్వ ఆసుపత్రుల చేరి తల్లి బిడ్డ ఇంటికి క్షేమంగా వెళ్ళడమే అని అన్నారు. జడ్జి స్వప్న తీసుకున్న నిర్ణయం పట్ల పలువురు అభినందిస్తున్నారు.



## రాఖీ కట్టించుకొన్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**టీ మీడియా, ఆగస్టు 20, వనపర్తి బ్యూరో :**
ఆడపడుచులందరికి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి. రాఖీ పూర్ణిమ సందర్భంగా తన స్వగ్రామం పాన్ గల్ నందు నిరంజన్ రెడ్డి తన సోదరీమణులు అనసూయమ్మ, సుదర్శనమ్మ, బాలకిష్టమ్మ,శేషిరేఖమ్మ చేత రాఖీలు కట్టించుకొని అక్కలకు పాదనమస్కారం చేసి ఆశీర్వాదం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోదర సోదరీమణుల ప్రేమ అనురాగం ఆత్మీయతలకు ప్రతీక రాఖీ పండుగ అని అన్నారు. అనుక్షణం సోదరున్ని క్షేమం కోరుకునే వారు తోబుట్టువులు అని అన్నారు. నియోజకవర్గ సోదరీమణులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.



## పొలంబడి కార్యక్రమం

**టీ మీడియా ,ఆగస్టు 20, పెద్ద దోర్నాల:**
పెద్ద దోర్నాల మండలం లోని జమ్మిదోర్నాల గ్రామం లో వ్యవసాయ శాఖ వారు పొలంబడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ ..కంది పంట లో విత్తన శుద్ధి గురించి రైతులకు ప్రయోగాత్మకంగా చూపించడం జరిగింది. విత్తనశుద్ధి 1 %ఎస్త్ర% కంది విత్తనాలకు 8-10 గ్రాముల ట్రయకోడర్మా విరిడే తో విత్తన శుద్ధి చేసుకొని విత్తనాలను పొలంలో వేసుకోవాలని, దీని వలన విత్తనం ద్వారా వచ్చే తెగుళ్లను మరియు ఉప్పలం తెగులు రాకుండా ఉంటుంది. కావున రైతులు తప్పకుండ ప్రతి రైతు ఈ పద్ధతిని పాటించాలని తెలిపారు.అలాగే గ్రామం లో సాగు చేసిన ప్రతి పొలాలను సందర్శించి తగు సూచనలు చేసారు. సాగు చేసిన ప్రతి పంట %వ%-పంట నమోదు చేస్తున్నట్లు తెలిపారు. పంట సాగు చేసిన ప్రతి రైతు మీ గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా ఈ పంట నమోదు చేయించుకోవాలని తెలియజేసారు .ఈ కార్యక్రమం లో వి .ఏ. ఏ . లు. ఎం. రాజేంద్ర ప్రసాద్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నిరుపేద వృద్ధునికి వాకర్ వెస్టన్ టాయిలెట్ చైర్ అందజేత

**టీ మీడియా,ఆగస్ట్ 20,గోదావరిఖని :**



అమ్మ పరివార్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహించే గిఫ్ట్ ఎ స్మైల్ కార్యక్రమంలో భాగంగా, స్థానిక గోదావరిఖని ఎల్బీనగర్ కు చెందిన మామిడాల రాయమల్లు అనే నిరుపేద వృద్ధునికి,అమ్మ పరివార్ స్వచ్ఛంద సేవా సంస్థ,వారి దాతల సహకారంతో చేయూతనందించారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న మామిడాల రాయమల్లుకు తరచూ అమ్మ పరివార్ స్వచ్ఛంద సేవా సంస్థ తమ యొక్క సహాయాన్ని వారికి నిత్యం అవసరమయ్యే కిరాణా సామాగ్రి,ఇతర ఆర్థికంగా సహాయ సహకారాలు అందజేస్తూ ఉంటుంది. ప్రస్తుతం ఆయన యొక్క ఆరోగ్యం క్షీణించడంతో, నడవలేక ఇబ్బందులు పడుతున్న రాయమల్లుకు, అమ్మ పరివార్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు నాగరాజు,వారి దాతల సహకారంతో, రాయ మల్లు నడవడానికి వీలుగా ఉండే వాకర్%ఁ% వెస్టన్ టాయిలెట్ చైర్ ను అందించారు.రాయమల్లు ఆరోగ్య రీత్యా,తగు సహాయాన్ని అందిస్తామని, అమ్మ పరివార్ నిర్వాహకులు నాగరాజు తెలిపారు.అమ్మ పరివార్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహించే గిఫ్ట్ ఎ స్మైల్ కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు నాగరాజు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో,అమ్మ పరివార్ సంస్థ వాలంటీర్ మసూద్, కరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సంత స్థలం ప్రజలకే దక్కాలి

- అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్

**టీ మీడియా, ఆగస్టు 20, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలోని సంత స్థలం ప్రజలకు దక్కాల్సిందే. బీరాలు పోయి చేజేతులా సంతను దూరం చేసిన రాజకీయ నాయకుల్లారా? మీదే బాధ్యత. రాజీ పడీ చేతులు పట్టుకుంటారో, గడ్డం పట్టుకుంటారో, వారికి స్థలానికి స్థలం ఇస్తారో ప్రజలకు అనవసరం. సంత స్థలం మాత్రం ప్రజలకు దక్కేలా చూడాలని అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేస్తున్నది. స్వార్థ రాజకీయంతో ఓట్ల రాజకీయంలో సంతస్థలం ప్రజలకు దక్కకుండా పోతుంది. మొన్నటి వరకు నేను తెస్తాను, నేనే తెస్తా అంటూ బీరాలు పోయిన నాయకులు హైకోర్టు తీర్పు తర్వాత మౌనంగా ఉండి పోతే ఎలా? ప్రజలను తప్పుదోవ పట్టించిన నాయకులను ప్రజలు ప్రజా కోర్టులో నిలదీస్తారు. అఖిలపక్ష ఐక్యవేదిక సమాచార హక్కు చట్టంతో తీసుకున్న సాక్షాదారాలతో మంగళవారం ప్రజలకు మేలు చేకూరాలని ప్రెస్ మీట్ ద్వారా తెలియజేశారు.
అయితే ఎమ్మార్వో నుండి కలెక్టర్ వరకు, సెషన్ కోర్టు నుండి జిల్లా కోర్టు ఆ తర్వాత హైకోర్టు తీర్పు ద్వారా తెలుసుకున్నదేంటంటే ఇది కోర్టుల ద్వారా పరిష్కారమయ్యేది కాదని, ఆ సమయం దాటిపోయిందని. ఒకవేళ సుప్రీంకోర్టు కేసు దర్యాప్తులో ఇదే తీర్పు వస్తే ప్రజలకు తీవ్ర నష్టం కలుగుతుందని, అప్పుడు వేరే దారి ఉండదని,కనుక రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు స్థల యజమానులు సంత యజమానులు కలిపి కూర్చుని రాజీమార్గంలో ప్రజలకు సంత స్థలం దక్కేలా చేయాలని దాని కొరకు ప్రభుత్వం ద్వారా ఏమేమి చేయాలో గతంలో ఏమేమి చేస్తామని హామీలు ఇచ్చారో, వాటి ద్వారానే పరిష్కారం అయ్యే విధంగా చేయాలని లేదా మీ పరపతి ఉపయోగించి వారిని ఒప్పించి సొంత యజమానులు, ప్రజలు ఎంత స్థలం కావాలో అడిగితే అంతస్థలాన్ని ఇప్పించాలని అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేస్తున్నది. ఇది సంత స్థలం పై ఆధారపడిన ప్రజల మనోభావాలను వారి కోరికలను అఖిలపక్ష ఐక్యవేదిక పత్రికల ద్వారా చెప్తున్న విషయాలు. మాకు ప్రజల బాగోగులు మాత్రమే ఆలోచించే అవసరం ఉన్నది కనుక ఇతరులకు ఎలాంటి



లాభాలు,నష్టాలు కలుగుతాయో మాకు అవసరం లేదు అది మీరు మీరు కూర్చుని రాజీ ఒప్పందం ద్వారా సంతస్థలం ప్రజలకు చేకూరేలా చేయాలని కోరారు.ఇది ఇంతకు ముందు అన్ని తెలిసీ కూడా రాజకీయ ప్రయోజనాల కోసం సంతస్థలం ప్రజలకు కాకుండా చేసిన నాయకులకు హెచ్చరికలా చేస్తున్న డిమాండ్.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సతీష్ యాదవ్, టి జి ఎస్ జిల్లా అధ్యక్షుడు ఖాదర్బాషా, టిడిపి రాష్ట్ర నాయకులు కొత్తగోల్ల శంకర్, బీఎస్పీ టౌన్ ప్రెసిడెంట్ గంధం భరత్, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు గౌను గాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, శివకుమార్, రాములు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం


**టీ మీడియా, ఆగస్టు 20, వనపర్తి బ్యూరో :**



చాకల్ పల్లి గ్రామానికి చెందిన చింతకుంట రాజు (40) రామస్వామి కుమారుడు హైదరాబాదులో బ్రతుకు తెరువు కోసం విధులు నిర్వహిస్తున్నాడు. అతనికి వచ్చే ఆదాయంతో కుటుంబాన్ని పోషించుకునేవాడు. సోమవారం బాత్రూంలో కాలుజారి కిందపడి అకస్మాత్తుగా మరణించినాడు. ఈ విషయాన్ని గ్రామ కాంగ్రెస్ నాయకులు వెంకటయ్య జిల్లెల్ల ఆదిత్య రెడ్డికి తెలపగా వారు మానవతా దృక్పథంతో 5000/- రూపాయలు పంపినాడు. ఈ రూపాయలను గోపాల్పేట మండలం మాజీ జెడ్పిటిసి రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా ఆ కుటుంబానికి అందించినారు. ఈ కార్యక్రమంలో విభూది ఈశ్వరయ్య, యాదయ్య , కే శేఖర్ రెడ్డి, గోపాల్పేట ప్రధాన కార్యదర్శి జిల్లెల్ల ప్రవీణ్ కుమార్ రెడ్డి, గోపాల్పేట టౌన్ ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, ప్రస్తుతం గోపాల్పేట మండల యూత్ అధ్యక్షుడిగా పోటీ చేస్తున్న శశికాంత్,వీళ్ళందరూ కలిసి ఆ కుటుంబ సభ్యులను ఓదార్చి వాళ్లకు ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకలు

**టీ మీడియా,ఆగస్ట్ 20,గోదావరిఖని :**



మాజీ సర్పంచ్ పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు రామగిరి లావణ్య ఆధ్వర్యంలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి న లావణ్య 80 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.దేశ రాజకీయాల్లో యువతను ప్రోత్సహిస్తూ 18 సం" లకు ఓటు హక్కును కల్పించిన ఘనత స్వర్గీయ రాజీవ్ గాంధీ కి దక్కుతుందని, ప్రపంచ దేశాలతో సమానంగా భారతదేశం నేడు సాంకేత రంగం ఇంతగా అభివృద్ధి చెందడంలో అనాడు రాజీవ్ గాంధీ తీసుకున్న విప్లాత్మకమైన నిర్ణయాలే కారణం అని అన్నారు. దేశచరిత్రలో స్థానిక సంస్థలకు నేరుగా నిధులు కేటాయించి గ్రామ పంచాయితీల అభిరుద్ధి చెందడంలో కీలక పాత్ర పోషించారు అని పేర్కొన్నారు.నేటి యువత మరియు యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని వారు కొనియాడారు.



## రాజీవ్ గాంధీ జయంతివేడుకలు

**టీ మీడియా, ఆగస్టు 20, పెద్దపల్లి బ్యూరో:**
పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ ఆదేశాల మేరకు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ గారి జయంతిని ఘనంగా జరుపుకోవడం జరిగింది. వారి చిత్రపటానికి పూలమాల వేసి స్వీట్ పంపిణీ చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో. జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎండి మునీర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సొన్నాయి టెంకం శివరామకృష్ణ గ్రామ శాఖ అధ్యక్షులు అల్లం దేవేందర్, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, సబ్బని రాజమల్లు,గీస రాజయ్య, ఆషాడపు సురేష్,జిన్న రామచంద్రారెడ్డి,వడ్లూరి సాగర్, కల్వల శ్యామ్, నేదురి రమేష్, తాండ్ర మల్లయ్య,గోవర్ధన్ ఎనగంటి రవి, మల్లేష్, బండి శ్రీధర్,మోటం రాజశేఖర్,రామచంద్రం, చింతల ప్రకాష్,రాసకట్ల చంద్రమౌళి,రాస మల్ల ఇస్తారి, తుండ్ల రాజు, చెవుల రాజయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతుకు రుణమాఫీ జరిగేలా చేస్తాం

- ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే


**టీ మీడియా ఆగస్టు 20,వెల్గటూర్:**



మండల కేంద్రంలోనీ స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం మండల స్థాయి వ్యవసాయ,రెవెన్యూ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులతో పలు అంశాలపై చర్చించి వివరాలు అడిగి తెలుసుకొని తగు సూచనలు చేశారు.ఈ సంధర్బంగాలక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఖజానా మొత్తం ఖాళీ చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి సిఎం రేవంత్ రెడ్డికి ఇవ్వడం జరిగిందని,రైతు రుణమాఫీ పైన మాజీ మంత్రులు కేటిఆర్,హరీష్ రావు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజలకు, రైతులకు అసత్యా ప్రచారలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. నూతనంగా అధికారంలోకి వచ్చిన వెంటనే 2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీ మేరకు మూడు విడతల్లో రుణమాఫీ చేయడం జరిగిందని,జగిత్యాల జిల్లాకు సంబంధించి సుమారు 69 వెలకు పైగా రైతులకు,ధర్మపురి నియోజక వర్గంలో 25 వేలకు పైగా రుణాలు మాఫీ చేయడం జరిగిందని, 10,సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల నుండి మిల్లర్లు బస్తకు 5,నుండి 7,కిలోల వరకు తాలు తప్ప పేరుతో కట్టింగ్ చేస్తుంటే ధర్మపురి నియోజకవర్గం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఏనాడూ కూడ పట్టించు కోలేదని కనీసం రైతుల దగ్గరకి కూడా వెళ్ళలేదని, అలాంటి మాజీ మంత్రి బి ఆర్ ఎస్ నాయకులు రైతు రుణమాఫీ గురించి మాట్లాడుతున్నారు అని అన్నారు రైతులు ఎవ్వరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని, తెలిపారు. అర్హత ఉన్న ప్రతి రైతుకు రుణ మాఫీ చేస్తామని,వ్యవసాయ అధికార సిబ్బందిసరిపడే అంత లేకపోవడం వల్ల కొంత ఇబ్బంది కలుగుతుందని జిల్లా కలెక్టర్ గారితో మాట్లాడి డిప్యూటేషన్ పైన కొంత మంది అధికారులను ఇక్కడ నియమించేటట్లు ఆదేశాలు జారీ చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపత్రి శైలందర్ రెడ్డి మెరుగు మురళీధర్ గౌడ్,శైలందర్ రెడ్డి,ఎంపీడీఓ,ఎండపల్లి ఎం ఆర్ ఓ వ్యవసాయ అధికారులు, నాయకులు కార్యకర్తలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కులం పేరుతో దూషించి, దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

**టీ మీడియా, ఆగస్టు 20, గోదావరిఖని ప్రతినిధి:**



ఆర్.జి -1,ఏరియా లో పనిచేస్తున్న జనగామ స్వప్నను ఈనెల 14వ తేదీన బస్టాండ్ కాలనీలో మాదిగ కులం పేరుతో దూషించి, అవమానించి దాడి చేసిన ఏఐటీయూసీ కేంద్ర కమిటీ కార్యదర్శి మడ్డి ఎల్లయ్య గౌడ్ అతని అనుచరులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు తోపాటు హత్యయత్నం కేసు పెట్టి అరెస్టు చేయాలని, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం డిమాండ్ చేసింది. గోదావరిఖని ప్రెస్ భవన్ లోమంగళవారం ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు కురుమ పల్లి మాజీ సర్పంచ్ మామిడిపల్లి బాపయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ , జర్నలిస్ట్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, కేంద్ర కార్యదర్శి కొంకటి లక్ష్మణులు మాట్లాడారు. మడ్డి ఎల్లయ్య తన అనుచరు లాంటి వారి వల్ల విశ్వాసం కోల్పోవలసి వస్తుందన్నారు. ఏఐటియుసి కేంద్ర కమిటీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, సిపిఐ రాష్ట్ర అధ్యక్షులు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు పేరును వాడుకుంటూ మీ వల్ల ఏం కాదంటూ నాకు వాసిరెడ్డి సీతా రామయ్య పూర్తి అండదండలు ఉన్నాయనిఅన్నారు.వారు ఎలాంటి చర్య తీసుకోకపోవడంతో ఇది నిజమే అని భావిస్తున్నామన్నారు. ఇప్పటికైనా పద్ధతులు మార్చుకోవాలని హెచ్చరించారు. తన తప్పులను కప్పిపుచ్చుకోవడం కోసం స్వప్నపైన అనేక తప్పుడు ప్రచారాన్ని సృష్టిస్తే ఆల్ ఇండియా అంబేద్కర్ విగ్రహ సంఘం చూస్తూ ఊరుకోదు అని హెచ్చరించారు. తక్షణమే సిపిఐ రాష్ట్ర అధ్యక్షులు కూనమ నేని సాంబశివరావు ఏఐటీయూసీ కేంద్ర కమిటీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్యను దాడికి పాల్పడ్డ మడ్డి ఎల్లయ్య పై తాగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కో కన్వీనర్ శశిభూషణ్, కలవల సంజీవ్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ బూడిద మహేందర్, సురేష్,రాజలింగు పాల్గొన్నారు.

## ఎస్సైను కలిసిన జనసేన నాయకులు

**టీ మీడియా, ఆగస్టు 20, మహానంది:**



మహానంది మండలంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డిని జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మారెడ్డి రామయ్య ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా జనసేన నాయకులు కలిశారు. మంగళవారం ఎస్ఐ ని జనసేన నాయకులు మారెడ్డి రామయ్య,నల్లబోతుల మల్లికార్జున శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. మండలంలోని ప్రజలు శాంతి భద్రతలకు సహకరించాలని, ప్రజాప్రతినిధులు సహకరిస్తే అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మిద్దె శివ,అన్నయ్య , శివుడు, మురళి ,ప్రసాద్, సూరి, శివనాగిరెడ్డి, శ్రీను ,తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన ఆహారం అందించాలి

- ఎస్సై రామ్మోహన్ రెడ్డి

**టీ మీడియా, ఆగస్టు 20, మహానంది:**



హాస్టల్లల్లోని విద్యార్థినిలకు నాణ్యమైన ఆహారం అందించాలని మహానంది ఎస్సై ఎన్. రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం మహానంది మండలంలోని తిమ్మాపురం, అబ్బిపురం గ్రామాల్లోని మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్, కస్తూరిబా గాంధీ స్కూల్ హాస్టల్లను ఆయన సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా హాస్టల్లలో విద్యార్థినిలకు నాణ్యమైన ఆహారం అందించాలని వార్డెన్ లను ఆదేశించారు. విద్యార్థినిలకు ఫుడ్ పాయిజన్ కాకుండా తగు జాగ్రత్తలు, పాటిస్తూ, సుచిగా శుభ్రంగా, రుచికరమైన ఆహారాన్ని అందించాలన్నారు. వంటశాల చుట్టూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని,హాస్టల్ వద్ద ఉన్న భద్రతా ఏర్పాట్లును ఆయన పరిశీలించి, హాస్టల్స్ నందు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఈ ఈ కార్యక్రమంలో మహానంది పోలీస్ సిబ్బంది, హాస్టల్ వార్డెన్లు పాల్గొన్నారు.

## ఇంటింటికి ఓటర్ల సర్వే పూర్తి చేయాలి

- తహసిల్దార్ రమాదేవి


**టీ మీడియా, ఆగస్టు 20, మహానంది:**



ఇంటింటి ఓటర్ల సర్వే త్వరగా పూర్తి చేయాలని మహానంది తహశీల్దార్ రమాదేవి బిఎల్ఓ లను ఆదేశించారు. మంగళవారం మహానందిలోని తహశీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శిలు, సచివాలయ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ... మహానంది మండలంలోని గ్రామాల్లో 2024-2025 సంవత్సరానికి గాను, ఇంటింటి సర్వే నిర్వహించాలని, అందులో అర్హులైన వారు ఎంతమంది ఓటర్లుగా ఉన్నారో, ఎంతమంది ఓటర్లు మరణించారు. అర్హులైన వారిని ఓటర్లుగా నమోదు చేయాలని తెలిపారు.గ్రామంలో ఓటర్ గా నమోదు అయి, వేరే గ్రామాల్లో, మండలాల్లో, జిల్లాల్లో నివసిస్తున్న వారి వివరాలు సేకరించాలని తెలిపారు. అలాగే మార్పులు చేర్పులు చేయడంతో పాటు, సంబంధిత వివరాలను వెంటనే నిర్దేశించిన సమయంలో, అప్లోడ్ చేయాలన్నారు.అలా చేయని సిబ్బందిపై చర్యలు తప్పవని తహశీసిల్దార్ రమాదేవి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శిలు, సచివాలయ సిబ్బంది, బిఎల్వోలు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంది జయంతి

**టీ మీడియా, ఆగస్టు 20,వెల్గటూర్థ:**



ర్మారం మండల కేంద్రంలల్లో స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ రాజీవ్ గాంది చిత్ర పటాలకు పూల మాలలు వేసి కేక్ కట్ చేసి పండ్లు పంపిణి చేశారు.ఈ సందర్భంగా విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ. మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వల్లే డిజిటల్ రంగంలో దేశం ముందుకు వెళ్తుందని భారతదేశానికి అత్యంత పిన్న వయస్కుడైన మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ అని అడుగుజాడల్లో నడుస్తూ వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటి పత్రి శైలందర్ రెడ్డి,ధర్మారం మండల అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి,మెరుగు మురళీధర్ గౌడ్,సందీప్ రెడ్డి,సతీష్ గౌడ్,జనార్దన్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రంగుమారిన త్రాగునీరు

- రోగాలు ప్రబలే అవకాశాలు

**టీ మీడియా, ఆగస్టు 20, మహానంది:**



మహానంది మండలం గాజులపల్లి గ్రామ పరిధిలోని మెట్టలో ప్రజలకు తాగునీటి కష్టాలు తప్పటం లేదు. నీటి సరఫరాలో శుద్ధ జలం కరవైందని ప్రజలు వాపోతున్నారు. చిన్నపాటి వర్షం కురిసినా కుళాయిల ద్వారా రంగుమారిన నీరు సరఫరా కావడంతో, ప్రజలను తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. త్రాగునీరు కలుషితం కావడంతో, రోగాలు ప్రభలే అవకాశం ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తాగునీటి కోసం పడి గాపులు కాల్చి వస్తుందని, కుళాయిలకు ఎప్పుడు నీరు వదులుతారో తెలియని పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. తాగునీటి తో పాటు కాలకృత్యాలు తీర్చుకొనేందుకు కనీస నీరు లేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి, మంచి నీరు సరఫరా అయ్యే విధంగా,సరి అగు సమయానికి త్రాగునీరు వదలవలసిందిగా కోరుతున్నారు.

# హత్యాచార ఘటనపై సుప్రీం సంచలన వ్యాఖ్యలు

- అలా ఎలా చేస్తారంటూ

**టి మీడియా, ఆగస్టు 20,ఢిల్లీ:**
కోల్‌కతా వైద్యురాలి హత్యాచార, హత్య ఘటనపై దేశం మొత్తం ఆగ్రహిస్తున్న విషయం తెలిసిందే. ఈ దారుణ సంఘటనపై దేశ ప్రజలంతా ముక్త కంఠంతో ఖండిస్తున్నారు. దారుణానికి ఒడిగట్టిన వారిని అత్యంత కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం సీబీఐ ఈ కేసును విచారిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే బాధితురాలి తండ్రి ముఖ్యమంత్రి మమతా బెనర్జీని ఉద్దేశిస్తూ చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారిన విషయం విధితమే.దేశవ్యాప్తంగా ఆందోళనలు పెరుగుతున్న నేపథ్యంలో సుప్రీం కోర్టు ఈ కేసును సుమోటోగా స్వీకరించింది. ఇందులో భాగంగానే మంగళవారం విచారణ చేపట్టి సుప్రీం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ ఘటనపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారు తీరును సుప్రీం ధర్మాసనం తీవ్రంగా ఖండించింది. మెడికల్ ప్రిన్సిల్ తీరుపై కోర్టు అసహనం వ్యక్తం చేసింది. నేరాన్ని ఉదయాన్నే గుర్తించినట్లు తెలిసినా.. ప్రిన్సిపల్ ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేశారని కోర్టు వ్యాఖ్యానించింది.ప్రిన్సిపల్ ప్రవర్తనపై అనుమాలు ఉన్నా.. అతడిని వెంటనే మరో కాలేజీకి ఎలా





నియమించారని సీజేఐ జస్టిస్ డి.వై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ప్రశ్నించింది. ఇక ఎఫ్ఐఆర్ నమోదు కూడా ఆలస్యమైంది. మృతదేహాన్ని అంత్యక్రియలకు అప్పగించిన మూడు గంటల తర్వాత రాత్రి 11.45 గంటలకు ఎందుకు నమోదు చేయాల్సి వచ్చింది? ఆసుపత్రి అధికారులు, కోల్‌కతా పోలీసులు అప్పటిదాకా ఏం చేస్తున్నారు అంటూ ధర్మాసనం ప్రశ్నల వర్షం కురిపించింది.ఇక పలు మీడియా సంస్థల తీరుపై కూడా కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. బాధితురాలి ఫొటో, పేరును ఎలా ప్రచురిస్తారంటూ ప్రశ్నించింది. అలాగే వ్యవస్థలో ఉన్న కొన్ని లోపలపై కూడా ధర్మాసం పలు కీలక ప్రశ్నలను సంధించింది. మహిళలు ఉద్యోగాలకు వెళ్లే పరిస్థితి లేకపోతే.. పనిచేసే ప్రదేశంలో భద్రత లేకపోతే వారికి మనం సమానత్వాన్ని నిరాకరిస్తున్నట్లేనని కోర్టు అభిప్రాయపడింది. ప్రస్తుత రోజుల్లో చాలా మంది యంగ్ డాక్టర్లు 36 గంటలు ఏకధాటిగా పనిచేస్తున్నారు. వారికి పని ప్రదేశంలో భద్రత కల్పించడం కోసం ఓ జాతీయ ప్రొటోకాల్‌ను రూపొందించడం అత్యవసరమని కోర్టు వెల్లడించింది. ఇందుకోసం వెంటే ఓ జాతీయ టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇందులో హైదరాబాద్‌కు చెందిన ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నేషనల్ గ్యాస్ట్రాలజీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి, సర్జన్ వైస్ అడ్మిరల్ ఆరే సరిన్ తదితరులు సభ్యులుగా ఉంటారని ధర్మాసనం తెలిపింది. రెండు వారాల్లోపు మధ్యంతర నివేదిక సమర్పించాలని నేషనల్ టాస్క్‌ఫోర్స్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. మరోవైపు డాక్టర్ల విధుల బహిష్కరణతో చాలా మంది రోగులు ఇబ్బందిపడుతున్నారని, తక్షణమే తమ నిరసనలు విరమించాలని డాక్టర్లకు సుప్రీంకోర్టు విజ్ఞప్తి చేసింది. అనంతరం ఈ విచారణను సుప్రీంకోర్టు గురువారానికి వాయిదా వేసింది.



## వ్యవసాయ అధికారికి సన్మానం

**టీ మీడియా ,ఆగస్టు 20,ఎండపల్లి:**
ఉమ్మడి వెల్గటూర్ మండలల్లో వ్యవసాయ విస్తరణ అధికారిగా గోడిసెలపేట క్లస్టర్ లో గత కొన్ని సంవత్సరాలనుండి విధులు నిర్వహిస్తున్న అయ్యేరి వినోద్ బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆయా గ్రామ రైతులు జ్ఞాపికను అందజేసి షాల్వా కప్పి సన్మానించారు.తదనంతరం నూతనంగా బదిలీపై వచ్చిన వ్యవసాయ విస్తరణ అదికారి మంగళవారం పదవి బాధ్యతలు చేపట్టినా బలిజపల్లి సందీప్ కు రైతులు పుష్పగుచ్ఛం అందించి షాల్వా కప్పి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో గొడిసెలపేట వ్యవసాయ క్లస్టర్ పరిధిలోని ఆయా గ్రామాల రైతులు,తాజా మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్తకు పరామర్శ

**టీ మీడియా, ఆగస్టు 20, మహానంది:**



మహానంది మండలం గాజులపల్లి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త కొలిమి షఫీ ఇటీవల ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకొని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇంటికి చేరుకున్నారు. మంగళవారం గాజులపల్లె గ్రామ టిడిపి నాయకులు మహేశ్వర్ రెడ్డి వారి ఇంటి వద్దకు వెళ్లి, ఆయనను పరామర్శించి, వారి ఆరోగ్య క్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు ఇర్ఫాన్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్,ఎస్సై లను కలిసిన బిజెపి నాయకులు

**టీ మీడియా, ఆగస్టు 20, మహానంది:**



మహానంది మండలంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ రమాదేవిని, ఎస్సై రామ్మోహన్ రెడ్డిని గాజులపల్లె బిజెపి నాయకులు నాగేశ్వరరావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం తహసిల్దార్, ఎస్ఐలను శాలువా, పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మండలంలోని పలు విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, బ్రహ్మం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ విజయవంతం చేయాలి

**టీ మీడియా, ఆగస్టు 20, గోదావరిఖని ప్రతినిధి:**




కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని, ఈ నెల 22న చలో హైదరాబాద్ లో ధర్నా కార్యక్రమం విజయవంతం చేయాలని, మంగళవారం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా జూపాక శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలనికోరారు. తెల్ల రేషన్ కార్డులు, గృహ నిర్మాణానికి 10 లక్షల రూపాయలు, అర్హులైన వారందరికీ పెన్షన్లు, జీవన భృతి, రైతు రుణాలు రద్దు చేయాలని, పంట బీమా పథకం అమలు చేయాలని, వాస్తవ రైతు భరోసా అందించాలని 20 ఎకరాల లోపు ఉన్నవారికి ఎంపిక చేసి పది ఎకరాల వరకు రైతు భరోసా అందించాలని కౌలు రైతులకు గుర్తించే నిర్దిష్ట చర్యలు చేపట్టాలని ధరణి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కార్మికుల కు ప్రకటించిన 12000 జీవన భృతి వెంటనే అమలు చేయాలని, కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ ఆరోగ్యశ్రీ బకాయిలను వెంటనే చెల్లించాలని, నిరుద్యోగకాలిల పై శ్వేత పత్రం ప్రకటించాలని, కూడిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈనెల 22న హైదరాబాద్ ఏందిరా పార్కులో జరిగే ధర్నాను విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోసిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద జిల్లా నాయకులు తోకల రమేష్ శంకర్ వైకుంఠం రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుడిగా పోచారం

**టీ మీడియా, ఆగస్టు 20, హైదరాబాద్:**



తెలంగాణ ప్రభుత్వం మరో నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుడిగా పోచారం శ్రీనివాసరెడ్డి నియమితులయ్యారు. కేబినెట్ హోదాలో పోచారం శ్రీనివాసరెడ్డిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ డెయిరీ అభివృద్ధి సహకార సమాఖ్య ఛైర్మన్‌గా గుత్తా అమిత్ రెడ్డిని నియమించారు. గత బీఆర్ఎస్ హయాంలో పోచారం వ్యవసాయ శాఖ మంత్రిగా, స్పీకర్ గా పనిచేశారు.

## భూవివాదాలను త్వరగా పరిష్కరించండి

- సంబంధిత శాఖతో సమన్వయం చేసుకోవాలి
- 28వ రోజు మంత్రి నారా లోకేష్ "ప్రజాదర్బార్

**టీ మీడియా, ఆగస్టు 20 అమరావతి:**



భూవివాదాలపై ప్రజల నుంచి ఎక్కువ విజ్ఞప్తులు వస్తున్నందున ఆయా సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. సంబంధిత శాఖతో సమన్వయం చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఉండవల్లిలోని నివాసంలో 28వ రోజు మంత్రి నారా లోకేష్ "ప్రజాదర్బార్" కు మంగళగిరితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. తమ సమస్యలను విన్నవించారు. ఆయా విజ్ఞప్తులను పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అమరావతి నిర్మాణం కోసం పెదవడ్లపూడికి చెందిన 40 మంది వృద్ధులు కలిసి సేకరించిన రూ. 28వేల విరాళాన్ని "ప్రజాదర్బార్" లో మంత్రి నారా లోకేష్ ను కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారికి మంత్రి అభినందనలు తెలిపారు.

### మంగళగిరి నుంచి విన్నపాలు

మంగళగిరి నియోజకవర్గం పెదవడ్లపూడికి చెందిన రైతులు మంత్రి నారా లోకేష్ ను కలిశారు. వైకాపా అండతో గ్రామంలోని ఉప్పలపాటి చెరువు కట్టను కొంతమంది ఆక్రమించారని, దీంతో వ్యవసాయ పనులకు తీవ్ర ఆటంకం ఏర్పడుతోందని ఫిర్యాదు చేశారు. ఆక్రమణలు తొలగించి రహదారి సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు.– పెద్దవడ్లపూడిలో దశాబ్దాలుగా సాగుచేసుకుంటున్న 40 ఎకరాల రైతు పట్టా భూములను 2010లో నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, రికార్డులు పరిశీలించి 22–ఏ నుంచి తమ భూములు తొలగించాలని గ్రామానికి చెందిన బాధిత రైతులు కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.– దివ్యాంగుడనైన తనకు ఎలాంటి ఆధారం లేదని, ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని మంగళగిరికి చెందిన షేక్ మౌలాలి విజ్ఞప్తి చేశారు.– చిట్యాల ఐలమ్మ రజక ఫంక్షన్ హాల్ నిర్మాణానికి ఆర్థిక సాయం చేయాలని ఉండవల్లి గ్రామానికి చెందిన రజక సోదరులు కోరారు. – బీకామ్ కంప్యూటర్స్ చదివిన తనకు ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని దుగ్గిరాలకు చెందిన చల్లపల్లి వినోద్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఆయా విజ్ఞప్తులను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

### రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన వినతులు

నెల్లూరు జిల్లా సైదాపురం రెవెన్యూ పరిధిలో వంశపారంపర్యంగా వచ్చిన తన రెండెకరాల భూమిని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అండతో కబ్జా చేశారని, విచారించి తగిన న్యాయం చేయాలని నెల్లూరుకు చెందిన రావిళ్ల శ్రీనివాస నాయుడు విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.–పోలియో వ్యాధి బారినపడి మంచానికే పరిమితమైన తనకు ఆర్థికసాయం చేసి ఆదుకోవాలని గుంటూరు జిల్లా తెనాలికి చెందిన ఎమ్.మల్లికార్జునరావు విజ్ఞప్తి చేశారు. – పుట్టుకతో దీర్ఘకాలిక చర్మవ్యాధి బారినపడిన తమ కుమారుడికి పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని పల్నాడు జిల్లా సత్తెనపల్లికి చెందిన మద్దిగుంట జగదీష్ చంద్రప్రసాద్ కోరారు.– చీరాల లారీ ఓనర్స్ అసోసియేషన్ కు చెందిన యూనియన్ రిజిస్ట్రేషన్ రెన్యువల్ కు ఆదేశాలు ఇవ్వాలని అసిసియేషన్ ప్రతినిధులు కోరారు. లాక్ డౌన్ సమయంలో అధికారులు రెన్యువల్ చేయలేదని, ఇప్పుడు జిల్లా మారడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.– స్టీల్ ఎక్స్ చేంజ్ ఇండియా లిమిటెడ్ యాజమాన్యం సేకరించిన తన 18 సెంట్ల స్థలానికి నష్టపరిహారం చెల్లించలేదని, విచారించి తగిన న్యాయం చేయాలని విజయవాడకు చెందిన కళ్లేపల్లి కృష్ణ విజ్ఞప్తి చేశారు. – అనియత విద్య బోధక, పర్యవేక్షకులకు అర్హతను బట్టి వయస్సుతో నిమిత్తం లేకుండా విద్యాశాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలలో నియమించాలని నాన్ ఫార్మల్ ఎడ్యుకేషన్ సూపర్ వైజర్స్ అండ్ ఇన్ స్ట్రక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.– శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పరిధిలో ఉన్న బీఈడీ, రికార్డు ఫీజులు తగ్గించాలని ఎన్ఎస్ యూఐ ప్రతినిధులు కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు– పార్ట్ టైం జాబ్ ఆశచూపి నకిలీ బ్యాంక్ అకౌంట్ ద్వారా రూ.16 లక్షల వరకు సైబర్ మోసానికి పాల్పడ్డారని, విచారించి తగిన న్యాయం చేయాలని తిరుపతి జిల్లా కామకూరుకు చెందిన వి.గురేష్ విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.– కజకిస్థాన్ లో ఎంబీబీఎస్ చదువుతున్న తన కుమార్తెకు గత వైసీపీ ప్రభుత్వం విదేశీ విద్య సాయం నిలిపివేయడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తిరిగి మంజూరు చేయాలని కృష్ణా జిల్లా నూజివీడుకు చెందిన గొల్లమందల శ్రీను కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు. – ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న బోధనేతర సిబ్బందికి మినిమమ్ టైం స్కేల్ వర్తింపజేయాలని కాంట్రాక్ట్ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఆయా విన్నపాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.




## రేవంత్ రెడ్డిపై ఈడీకు ఫిర్యాదు

- స్వచ్ బయో డీల్ సంస్థ పై వివాదం

**టీ మీడియా, ఆగస్టు 20, హైదరాబాద్:**
తెలంగాణ రాజకీయాలు ఊహించని మలుపులు తిరుగుతున్నాయి. సీఎం రేవంత్ రెడ్డిపై ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ కు ఫిర్యాదు వెళ్లింది. రేవంత్ పై వచ్చిన ఫిర్యాదును ఈడీ స్వీకరించడం సంచలనంగా మారింది. సీఎం రేవంత్ రెడ్డి డపై వచ్చిన ఫిర్యాదుపై ఈడీ దర్యాప్తు చేస్తే కీలక పరిణామాలు జరుగుతాయనే చర్చ సాగుతోంది. ఈడీ కేసులో రేవంత్ రెడ్డి బుక్ కావడం ఖాయమని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు.ఇటీవలే అమెరికాలో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణలో పెట్టుబడులకు సంబంధించి స్వచ్ బయో డీల్ సంస్థలో ఒప్పందం చేసుకున్నారు. ఈ డీల్ పై పెద్ద వివాదం సాగింది. స్వచ్ బయో డీల్ సంస్థలో సీఎం రేవంత్ రెడ్డి సోదరుగు ఎనుముల జగదీశ్ రెడ్డి డైరెక్టర్ గా ఉన్నారు. ఇతర డైరెక్టర్లు కూడా రేవంత్ అనుచరులనే విమర్శలు వచ్చాయి. అంతేకాదు నెల రోజుల క్రితమే ఈ సంస్థ ఏర్పాటైందని బీఆర్ఎస్ ఆరోపించింది. ఇందుకు సంబంధించి కొన్ని ఆధారాలు విడుదల చేసింది.సీఎం రేవంత్ అమెరికా పెట్టుబడులపై వివాదం సాగుతుండగానే కీలక పరిణామం జరిగింది. స్వచ్ బయో డీల్ సంస్థపై ఈడీ కేంద్ర కార్యాలయం ఢిల్లీలో పిర్యాదు చేశారు బీఆర్ఎస్ నాయకుడు మన్నే క్రిశాంక్. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వారి తమ్ముడు అనుముల జగదీశ్ రెడ్డి విచారణ జరిపించాలని ఈడీకి పిర్యాదు చేశారు.ఈడీకి అన్ని ఆధారాలు ఇచ్చానని తెలిపారు క్రిశాంక్. ఆ సంస్థకు డైరెక్టర్ గా ఉన్న అనుముల జగదీశ్ రెడ్డితో పాటు ముఖ్యమంత్రి పై విచారణ చేయాలని కోరినట్లు చెప్పారు. తన ఫిర్యాదును ఈడి అధికారులు తీసుకున్నారన్నారు క్రిషాంక్. విచారణ చేపడుతాం అని చెప్పారన్నారు. రేవంత్ రెడ్డిపై మన్నె క్రిషాంక్ ఇచ్చిన ఫిర్యాదును ఈడీ తీసుకోవడంతో నెక్ట్స ఏం జరుగుతుందన్నది ఆసక్తిగా మారింది. ఈ కేసులో రేవంత్ రెడ్డిని ఈడీ విచారిస్తుందా.. విచారిస్తే ఏం జరుగుతుందోనన్న ఆందోళన కాంగ్రెస్ వర్గాల్లో కనిపిస్తోంది.

## కూలిన ఎల్బీ స్టేడియం ప్రహరీ గోడ

- పలు వాహనాలు ధ్వంసం

**టీ మీడియా, ఆగస్టు 20, హైదరాబాద్ :**



నిన్న రాత్రి నుంచి కురిసిన భారీ వర్షానికి నగరం తడిసి ముద్దయింది. రోడ్లన్నీ జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. మ్యాన్‌హోళ్లు, నాలాలు పొంగిపొర్లాయి. భారీ వర్షానికి ట్రాఫిక్ స్తంభించిపోయింది. రాంనగర్‌లో ఓ ద్విచక్ర వాహనదారుడు వరదలో కొట్టుకుపోయాడు. వరదలో కొట్టుకుపోయిన మరో కూలి మృతి చెందాడు. కాగా, నిన్నటి నుంచి కురుస్తున్న వర్షానికి ఎల్బీ స్టేడియంప్రహరీ గోడ కూలిపోయింది. బషీర్ బాగ్ సీసీఎస్ పాత కార్యాలయానికి అనుకోని ఉన్న గోడ కూలడంతో అక్కడే పార్క్ చేసిన పోలీస్ వాహనాలు ధ్వంసమయ్యాయి. గోడ కూలే సమయంలో ఎవరు లేకపోవడం పెను ప్రమాదం తప్పింది.మరోవైపు జీహెచ్ఎంసీ పరిధిలోని విద్యా సంస్థలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది. భారీ వర్షం కారణంగా స్కూళ్లు, కాలేజీలకు సెలవు ప్రకటిస్తున్నట్లు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల డీఈవోలు ఆదేశాలు జారీచేశారు. కాగా, పంజాగుట్టలోని అపార్టుమెంట్ సుఖ్ నివాస్ అపార్టుమెంటు వద్ద పిడుగుపడింది . షెడ్డుపై పిడుగు పడి కారు ధ్వంసమయింది. దీంతోపాటు విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. భారీ వర్షాల నేపథ్యంలో జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది అప్రమత్తమయ్యారు. ప్రజలు అవసరమైతేనే తప్ప బయటకు రాకూడదని హెచ్చరించారు.


టి- మీడియా న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ
GST IN - 36FDKPS 1308PZX
అన్ని పార్టీలు వారికి రాజకీయ ఉపన్యాస పాయింట్స్
- ప్రత్యేక (డిజిటల్, ప్రింట్) సంచికలు
- సోషల్ మీడియా సర్వీసెస్
- పత్రికలకు వార్తలు, స్టోరీలు
- అన్నిరకాల యాడ్స్ డిజైనింగ్
tmedia.net.in, epaper.tmedia.net.in, News Agency & Media Consultancy, Youtube Channel, Facebook, Instagram, Twitter
ప్రెస్‌మీట్ ఏర్పాటు, ప్రెస్‌నోట్లు తయారీ, ప్రత్యేక దిన పత్రిక డిజిటల్ ఎడిషన్‌లు కోసం
దేశంలో ఎక్కడి వారు అయిన సంప్రదించండి :
8919710365 కు కాల్ చేయండి

మార్కెటింగ్‌లో పార్ట్ టైమ్/ఫుల్ టైమ్ పని చేయుటకు కావలెను
టీ మీడియా లోని ప్రింట్ /ఈ పేపర్ /పెళ్లి పందిరి /ఆన్లైన్ విభాగం /ఎలక్ట్రానిక్ విభాగం ల లో (టోటల్ తెలుగు మీడియా) మార్కెటింగ్ లో పార్ట్ టైమ్/ఫుల్ టైమ్.. (30నుండి 40శాతం )కమిషన్ బేసిక్ పై పని చేయూటకు ఆసక్తి ఉన్నవారు 8500515365 కి పంపగలరు. అవసరం అయిన శిక్షణ ఇస్తాము. నెలకు కనీసం గా రు 20వేలు ఆదాయం పొందే అవకాశం ఉంటుంది.
తమ వివరాలు :
పేరు :..........
ప్రస్తుత నివాసం :..........చదువు :..........
సెల్ నెంబర్ :..........

టీ - మీడియా (డిజిటల్)
8వ వార్షికోత్సవ స్పెషల్ ఆఫర్
2X5 సైడ్ యాడ్ వారంలో మూడు రోజులు/ వారంలో ఒక రోజు చొప్పునమూడు వారాలు దినపత్రికలో ప్రచురణకు కేవలం
రూ. 2,000/-లు మాత్రమే (1+2 స్కీమ్)
8 YEARS Anniversary Celebration
ప్రపంచంలో ఎక్కడ ఉన్నవారు అయిన చూసే అవకాశం
GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
epaper,www.tmedia.net.in YouTube facebook
పూర్తి వివరాలకు : 8919719365, 9182978241,7382990365